

## బీసీ కులాల అభివృద్ధికి కృషి చేద్దాం


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 24 ఏప్రిల్ 2025 | ■ 12 పేజీలు







- అదాని గ్రూప్ చేతికి దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ..
- 'ఓరియంట్' కార్మికుల భవిష్యత్ ఏంటి?
- దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీని దక్కించుకున్న అదానీ గ్రూప్
- 42 ఏళ్ల కింద కర్మాగారం ఏర్పాటు..
- నాలుగు ప్లాంట్లకు విస్తరించిన ఓరియంట్
- ఓరియంట్ బోర్డులు ఉన్న చోట అదానీ గ్రూపు పేరుతో ఫ్లెక్సీలను ఏర్పాటు
- నేటి నుంచి కపెంనీ లావాదేవీలు, ఆర్థిక వ్యవహారాలు, సంస్థాగత నిర్ణయాలన్నీ అదాని గ్రూపునకు అధికారికంగా బదిలీ..
- ప్రభావిత గ్రామాల అభివృద్ధి, కార్మికుల హక్కులు, సంక్షేమంపై ఆందోళన




6లో


# అదానీ చేతికి ఓరియంట్ సిమెంట్



■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**మారుమూల గిరిజన ప్రాంతం దేవాపూర్‌లో నాలుగున్నర దశాబ్దాల క్రితం బీర్లా యాజమాన్యం ఓరియంట్ సిమెంట్ కంపెనీని స్థాపించింది. అనతికాలంలోనే ఆసియా ఖండంలో దిగ్గజ సిమెంట్ కంపెనీగా ఎదిగింది. కాపీ కాలక్రమేణా పెరిగిన ఆర్థిక మాంద్యంతో కంపెనీ కొంత ఆర్థిక నష్టాల్లో కూరకపోయింది. కొంతకాలంగా ఓరియంట్ సిమెంట్ కంపెనీని అదాని కంపెనీ కొనుగోలు చేస్తుందనే ప్రచారం ఊపందుకుంది. ఓరియంట్ సిమెంట్ కంపెనీని గురువారం నుంచి ఆధీనంలోకి తీసుకొని అందరి అనుమానాలకు అదానీ యాజమాన్యం తెరదించింది.** గురువారం నుంచి ఓరియంట్ సిమెంట్ కంపెనీకి సంబందించిన లావాదేవీలు, ఆర్థిక వ్యవహారాలు, సంస్థాగత నిర్ణయాలు మొత్తం అదాని గ్రూపునకు అధికారికంగా బదిలీ చేశారు. ఓరియంట్ బోర్డులు ఉన్న చోట అదానీ గ్రూపు పేరుతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. నాలుగున్నర దశాబ్దాలు ఓరియంట్ సిమెంట్ కంపెనీ పేరు నేటి నుంచి కనుమరుగుకానుంది. కంపెనీ ఇప్పుడు అదానీ గ్రూప్ సంస్థల చేతిలోకి వెళ్లడంతో కార్మికులతో పాటు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ఉగ్రదాడిని నిరసిస్తూ

## ఉమ్మడి జిల్లాలో కొవ్వొత్తు ర్యాలీ

- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు ■ పహల్గాం మృతులకు ఘన నివాళి..
- కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ముక్తకంఠంతో ఖండించిన ప్రజలు..

కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిని వివిధ సంఘాలు, పార్టీలు ముక్తకంఠంతో ఖండించాయి. బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి, మౌనం పాటించి నివాళులర్పించారు. ఉగ్రవాదులను గుర్తించి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.

## కప్పర్ల గ్రామంలో భారీ అగ్నిప్రమాదం

వడ్డీ వ్యాపారులపై

## ఎస్పీ కొరడా

- జిల్లా వ్యాప్తంగా 6 మండలాల్లో 30 బృందాలతో దాడులు..
- ప్రామిసరీ నోట్లు,ఇంటి స్థలాల పేపర్లు, డాక్యుమెంట్లు స్వాధీనం
- దాదాపు 20మందిపై కేసులు
- వివరాలు వెల్లడిస్తామన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- ఫిర్యాదుల మేరకు నేడూ దాడులు నిర్వహించే అవకాశం


-వివరాలు 12లో




## భూభారతితో రైతులకు మేలు



- భూ భారతి ద్వారా పెండింగ్‌లో ఉన్న సాదా బైనమాల క్రమబద్ధీకరణ
- నూతన చట్టంతో సత్వర పరిష్కారం
- ప్రతీ ఒక్కరికి న్యాయం చేకూరుతుంది
- కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**రైతుల పాలిట శాపంగా మారిన ధరణి పోర్టల్ వ్యవస్థను బంగాళాఖాతంలో కలిపేస్తామని, ఆనాడు మాటిచ్చి నేడు ఆ మాటను నిలబెట్టుకొని రైతులకు అండగా నిలుస్తున్నామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.** బుధవారం ఇంద్రవెల్లి మండలంలో నిర్వహించిన భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి ఆయన పాల్గొన్నారు. భూ భారతితో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# భూ భారతి చట్టం అమలుతో
# భూ సమస్యలకు స్వస్తి

■ పెండింగ్‌లో ఉన్న సాదా బైనమాల క్రమబద్ధీకరణ ■ నూతన చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది
■ భూభారతిపై అవగాహన అవసరం ■ అవగాహన సదస్సులో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
బుధవారం తానూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. ప్రజల భూ సమస్యలు తీర్చాలన్న ఉద్దేశ్యంతో భూ భారతి (నూతన ఆర్వోఆర్) చట్టం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని తెలిపారు. ఎంతోమంది రెవెన్యూ ఉద్యోగులు, భూ చట్టాల నిపుణులు, రిటైర్డ్ ఉద్యోగులు, న్యాయ నిపుణులను ఎన్నోసార్లు సంప్రదించిన తర్వాత భూభారతి చట్టానికి సమగ్ర రూపాన్ని తీసుకువచ్చారన్నారు. ఈ చట్టం ద్వారా గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. భూసమస్యల సత్వర పరిష్కారానికి ఈ గ్రామ స్థాయి అధికారులు కృషి చేస్తారని అన్నారు. భూభారతి చట్టం ప్రకారం భూ వివాదాల పరిష్కారం కోసం ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిల్లోనూ అప్పీల్స్ చేసుకుని అవకాశం ప్రభు త్వం కల్పించిదని తెలిపారు. భూ సమస్యలపై అనుభ వజ్ఞుల ఉచిత న్యాయ సలహాలు కూడా లభిస్తాయన్నారు. పట్టా మార్పిడి ప్రక్రియ సులభతరం అవుతుందన్నారు. భూభారతి చట్టం ప్రకారం గతంలో ఉన్న సాదాబైనామా ప్రక్రియను తిరిగి తీసుకువచ్చారని తెలిపారు. ఈ నూతన చట్టం ప్రకారం భూకమతాలకు భూదార్ కార్డులు మంజూ రు చేయబడతాయన్నారు. భూ భారతితో భూమికి సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడానికి భూమికి సంబంధించిన రికార్డులు ఆన్‌లైన్ ఆఫ్ లైన్‌లో ఉండడం కోసం ఆర్ఓఆర్ చట్టంలో దాదాపు 24 సవరణలు చేసి పారదర్శకంగా భూ భారతి చట్టాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఎటువంటి భూ సమస్యలు ఉన్న దరఖాస్తులు చేసుకొని భూభారతి చట్టం ప్రకారం సమస్యలను తీర్చుకోవాలన్నారు. ఈ భూ భారతి అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ కిషోర్ కు మార్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ లింగమూర్తి, ఇంచార్జి ఎంపీడీవో నసీరుద్దీన్, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, పి ఏ సి ఎస్ చైర్మెన్ నారాయణరావు పటేల్, ప్రజలు, రైతులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## డబుల్ బెడ్ రూమ్ కాలనీలో
## దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే

■ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు
కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు

**ఖానాపూర్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ మున్సిపాలిటీ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఇటీవల తాగునీటికి ఇబ్బందిగా ఉందని కాలనీవాసులు చేసిన విజ్ఞప్తి మేరకు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ స్పందించి వెంటనే రెండు బోర్లు వేయించి కాలనీవాసుల దాహార్తి తీర్చారు. ఈ మేరకు బుధవారం బోర్లలో మోటార్లు బిగించి తాగునీటిని అందించారు. ఈ నేపథ్యంలో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మునిసిపల్ మాజీ చైర్మన్ రాజుర సత్యం, అంకం రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పడిగెల భూషణ్, అబ్దుల్ మజీద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కావాలి సంతోష్, తోట సత్యం, యూసుఫ్ ఖాన్, మైనారిటీ ఖానాపూర్ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా, నేరేళ్ల సత్యనారాయణ, నయీమ్, జహీర్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## నేరాల నియంత్రణలో
## సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి

■ ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్
■ జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ప్రారంభం



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని ఏఎస్పి చిత్తరంజన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డివిజన్ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను స్థానిక సీఐ రవీందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఆసిఫాబాద్ పట్టణంలో 100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇకపై నిఘా వ్యవస్థ పటిష్టం చేసేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం అయిందని వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు, ర్యాష్ డ్రైవింగ్, అనుమానిత వాహనాలను గుర్తించేందుకు ఆధునిక, ఆటోమేటిక్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర వహిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

■ నిర్మల్ జిల్లా అదన కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో మొత్తం ఇప్పటివరకు 6277 మంది ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించారని జిల్లా స్థానిక సంస్థల అదన కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 44 వేల 602 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చాయని, ఇందులో ఆమోదం పొందిన దరఖాస్తుదారులు 6277 మంది రిజిస్ట్రేషన్ రుసుమును చెల్లించి తమ దరఖాస్తులను క్రమబద్ధీకరించుకున్నారని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కువ మొత్తంలో రుసుములు చెల్లించినవారిలో ఐదుగురిని ఎంపికచేసి సంబంధిత అధికారులతో కలిసి రేపు మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్‌లో సన్మానించ నిర్ణయించామని అదనపు కలెక్టర్ తెలిపారు.



## బస్టాండ్ వద్ద పోలీస్
## కంట్రోల్ రూం ప్రారంభం

■ నేరాల నియంత్రణకే పోలీస్ సబ్ కంట్రోల్ రూం
■ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అఖిల్ మహాజన్ తనదైన శైలిలో నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టారు. గతంలో ఆదిలాబాద్ ఆర్టీసీ బస్టాండ్ ఎదుట పోలీసు కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, నేరాల నేపథ్యంలో బుధవారం ఎస్పీ సబ్ కంట్రోల్ రూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బస్టాండ్, పరిసర ప్రాంతాల్లో ఎలాంటి దొంగతనాలు, ఈవిటీజింగ్, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తక్షణ సహాయార్థం జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటుందని, ఎలాంటి సమస్యలకైనా క్షణాల వ్యవధిలో స్పందించే విధంగా ఉదయం నుండి రాత్రి వరకు ఒక ఏఎస్ఐ ఒక హెడ్ కానిస్టేబుల్ ఒక కానిస్టేబుల్ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలందిస్తారని తెలిపారు. బస్టాండ్ వద్ద లోపల ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలను చోటు లేకుండా పర్యవేక్షించే విధంగా పోలీస్ సబ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గంజాయి, మాదకద్రవ్యాలను సేవించడం, వ్యాపారం చేయడం, రవాణా లాంటి అంశాలను గమనిస్తూ నియంత్రిస్తూ ఉంటుందన్నారు. సబ్ కంట్రోల్ రూమ్‌లో ప్రజలు అత్యవసర సమయాలలో స్పందించి పోలీసు సేవలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు కర్ణాకర్ రావు, సునీల్ కుమార్, ప్రణయ్ కుమార్, ఏఎస్ఐ ముకుందరావు సిబ్బంది పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లో బస్తాకు 2కిలోల దోపిడీ

■ బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి



**లక్షెట్టిపేట, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
రైతులు పండించిన పంటకు కటింగ్ పేరుతో బస్తాకు 2 కిలోలు దోచుకుంటున్న ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని బీజేపీ నాయకుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. బుధవారం మండలంలోని కొత్తూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ సీనియర్ నాయకులు రఘునాథ్ వెరబెల్లి బీజేపీ శ్రేణులు సందర్శించి వడ్ల కొనుగోలు తీరును పరిశీలించి అక్కడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కట్టింగ్ లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని చెప్తూ ఉన్నప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో మాత్రం ప్రతి బస్తాకు 40 కేజీల బస్తాకు 2 కేజీలు అదనంగా కాంటా వేసి రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని ఈ ప్రభుత్వం దోచుకుంటుంది అని తెలిపారు. ఈ విషయం పై ఇటీవల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లగా వారు స్వయంగా కొనుగోలు కేంద్రాలు సందర్శించి అదనంగా కాంటా పెట్టవద్దు అని చెప్పినప్పటికీ కలెక్టర్ మాటలు బేఖాతరు చేస్తూ అదనంగా 2 కేజీలు కంటా వేస్తున్నారుని అన్నారు. అదే విధంగా రైతులు పండించిన ధాన్యానికి తూర్పార పట్టడం అవసరం లేనప్పటికీ రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ తూర్పార పట్టించడం సరికాదన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుకు రసీదు ఇవ్వాలని ఎలాంటి కట్టింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, పెద్దపల్లి పురుషోత్తం, మాథవరపు వెంకట రమణ రావు, గుండా ప్రభాకర్, తగరపు గంగన్న, వీరమల్ల హరి గోపాల్, రాజా గురువయ్య, ముష్కం గంగన్న, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకు రాజీవ్ యువ వికాసం పథకం వర్తింపజేయాలి

- నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనేది రాజీవ్ యువ వికాసం ఉద్దేశ్యం..
- అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి
- వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లతో సమీక్షా సమావేశంలో మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో లీడ్ జిల్లా మేనేజర్ తిరుపతి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.జి.ఎం. సురేష్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆర్.ఎం. మురళీ మోహన్ రావుతో కలిసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు, బ్యాంకర్లు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తుల పరిశీలన, అర్హుల ఎంపిక అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాయితీతో కూడిన రుణ సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో పథకంలో భాగంగా అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈ నెల 30వ తేదీ లోగా అర్హులను ఎంపిక చేసి జాబితా సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లాలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన అభ్యర్థులు 17 వేల 545 మంది దరఖాస్తు చేసుకోగా 5 వేల 341 యూనిట్లు లక్ష్యంగా 73 కోట్ల 76 లక్షల రూపాయల రాయితీ, 21 కోట్ల 52 లక్షల రూపాయల బ్యాంక్ రుణం అందించడం జరుగుతుందని, షెడ్యూల్డ్ తెగలకు చెందిన అభ్యర్థులు 4 వేల 202 మంది దరఖాస్తు చేసుకోగా 1 వేయి 644 యూనిట్లకు గాను 17 కోట్ల 93 లక్షల రూపాయల రాయితీ, 4 కోట్ల 5 లక్షల రూపాయల బ్యాంక్ రుణం, వెనుకబడిన తరగతులకు చెందిన 30 వేల 14 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 3 వేల 907 యూనిట్లు లక్ష్యం కాగా బ్యాంక్ రుణం, రాయితీ కలిపి 45 కోట్ల 35 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన 1 వేయి 47 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 698 యూనిట్లు లక్ష్యం కాగా బ్యాంక్ రుణం, రాయితీ కలిపి 8 కోట్ల 10 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మైనార్టీకి చెందిన 3 వేల 107 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 650 యూనిట్లు లక్ష్యంగా బ్యాంక్ రుణం, రాయితీ కలిపి 7 కోట్ల 51 లక్షల రూపాయలు, క్రిస్టియన్ మైనార్టీకి చెందిన 137 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 89 యూనిట్లు లక్ష్యంగా 1 కోటి 42 లక్షల రూపాయలు రాయితీ, 44 లక్షల రూపాయలు బ్యాంక్ రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 30వ తేదీ లోగా అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసి మండలాల వారిగా జాబితా రూపొందించాలని, ఇట్టి జాబితాను సంబంధిత బ్యాంక్ అధికారులకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ అధికారి దుర్గాప్రసాద్, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, పరిశ్రమల శాఖ జి.ఎం., జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ

**బెజ్జూర్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

పేద విద్యార్థులకు ఎస్‌బీఐ అండగా నిలుస్తుందని రీజినల్ మేనేజర్ రితీష్ కుమార్ గుప్తా అన్నారు. బుధవారం మండలోని సలుగుపెల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పేద విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌లో భాగంగా ఈ సైకిల్లను అందించినట్లు ఆయన తెలిపారు .మారుమూల గిరిజన గ్రామాన్ని ఎంచుకొని పేద విద్యార్థులకు వీటిని అందించడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థుల కోసం ఎస్బిఐ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు ఉన్నాయని, వాటిని విద్యార్థులు గుర్తించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్బిఐ ఆధ్వర్యంలో స్కాలర్షిప్లు కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. బేటి బచావో బేటి పడావో కేంద్ర ప్రభుత్వం లో భాగంగా పేద విద్యార్థులకు సైకిళ్లను అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. దూర ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థులకు ఈ సైకిల్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు అనంతరం బెజ్జూర్ ఎంఈఓ డాక్టర్ సునీత మాట్లాడుతూ ఎస్‌బీఐ సౌజన్యంతో గిరిజన గ్రామాల్లో విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థినిలకు సైకిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ కౌటాల బ్రాంచ్ మేనేజర్ విష్ణు, సంతోష్, ప్రధానోపాధ్యాయుడు నరేష్ పాల్గొన్నారు.



# భు భారతి చట్టం రైతులకు వరం లాంటిది






- ధరణితో రైతులు తీవ్రంగా నష్టపోయారు
- ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్

**బెజ్జూర్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

ప్రజల నుంచి అభిప్రాయాలను క్రోడీకరించి భూసమస్యల శాశ్వత పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన రెవెన్యూ చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్సీతో పాటు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే జాయింట్ కలెక్టర్ డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో రెవెన్యూ చట్టాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. రెవెన్యూ వ్యవస్థను సరిదిద్దేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చారని, భూమి హక్కులు రైతులకే ఉండాలని స్పష్టం చేశారన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి రైతు కమిషన్‌ను ఏర్పాటు చేశారన్నారు. ధరణి సమస్యలు భూ భారతితో తొలగిపోతాయని అన్నారు. గతంలో మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. 2017 డిసెంబరులో భూ రికార్డుల ప్రక్షాళన చేసిన ధరణి రైతులకు శాపంగా మారి రెవెన్యూ వ్యవస్థ ఛిన్నాభిన్నం అయ్యిందని ఆరోపించారు. భూ భారతితో రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ భువనేశ్వర్ డిప్యూటీ తాసిల్దార్ భీమ్లా నాయక్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దు

- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ప్రజలు నమ్మవద్దని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి ఓ ప్రకటనను విడుదల చేశారు. తాజా పరిస్థితుల్లో మత విద్వేషాలతో ఇరు వర్గాలను రెచ్చగొట్టేలా పోస్టులు తయారు చేసి.. వాటిని ఫెస్ బుక్, ఇంస్టాగ్రామ్, ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని బుధవారం స్థానిక డిఎస్పి కార్యాలయం నుంచి ఆయన వెల్లడించారు. ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్, ఎక్స్ లాంటి ఇతర సోషల్ మీడియాలలో పోస్టులను ఆదిలాబాద్ పోలీస్ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దని సూచించారు. ఎలాంటి



అనుమానాలు, సందేహాలు ఉంటే.. జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు. జిల్లా పోలీసు యంత్రాంగం 24 గంటలు అప్రమత్తమై ఎలాంటి సంఘటనైనను ఎదుర్కొనే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. అత్యవసర సమయంలో ప్రజలు డయల్ 100ను సంప్రదించాలని, జిల్లా పోలీసు యంత్రాంగం ఐదు నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలానికి చేరుకునే విధంగా పూర్తి సంసిద్ధంగా ఉంటుందని ఆయన తెలిపారు.

# 25న మినీ జాబ్‌మేళా

**మంచిర్యాల, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు 25న ఉదయం జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో గల మిమ్స్ డిగ్రీ కళాశాలలో మినీ జాబ్మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి శిక్షణ అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ మంచిర్యాల పరిసర ప్రాంతాలలో 30 బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్ పోస్టులు భర్తీ చేసేందుకు 18-30 సం॥ల వయస్సు, డిగ్రీ అర్హత కలిగి ఉండాలని, శ్రీవిజయ బయో ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ -హైదరాబాద్ కంపెనీలో మంచిర్యాల పరిసర ప్రాంతాలలో 30 సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, 10 గ్రూప్ లీడర్స్, 10 టీమ్ మేనేజర్ పోస్టులకు 10-20 సం॥ల వయస్సు, టెన్త్, ఇంటర్, డిప్లొమా, బీఎస్సీ అగ్రికల్చర్, ఎంబీఏ, మార్కెటింగ్ అర్హత కలిగి ఉండాలని తెలిపారు. వివరాలకు 9666155347, 9640731731, 9110368501 నంబర్లలో సంప్రదించవచ్చని, అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# భూసమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టం

- గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో పేదల భూములను దొరలకు ధారాదత్తం చేసింది
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం
- ధరణి స్థానంలో నూతన భూ భారతి చట్టం..
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఉట్నూర్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

బీఆర్ఎస్ ప్రభుత్వం 10ఏళ్ల పాలనలో ధరణి పోర్టల్ ద్వారా దౌర్జన్యంగా అమాయక ప్రజల భూములను దొరలకు ధారాదత్తం చేసిందని,నేడు ప్రజా ప్రభుత్వం అమాయక ప్రజలకు న్యాయం చేసేందుకు భూభారతి చట్టాన్ని రూపొందించామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ లోని పీఎంఆర్సి భవనంలో భూభారతి చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అండగా నిలవటమే ప్రజా ప్రభుత్వ లక్యమని,రైతన్న కోసమే కాంగ్రెస్ సర్కారు పని చేస్తోందని అన్నారు.భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరికీ భూభారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని ట్రైబల్, నాన్ ట్రైబల్ రైతులకు పహాని ఇస్తామని తద్వారా లోన్లు పొందే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ అధికారుల తీరు సరిగా లేదని, అమాయక ప్రజల పట్ల వ్యవహరిస్తున్న తీరును మార్చు కోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసు కొని ఫారెస్ట్ అధికారులకు సమన్వయం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ భూ భారతి ద్వారా సాదా బైనామ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఈ కొత్త పోర్టల్‌తో రైతులకు వారి భూములపై అన్ని రకాల హక్కులు కల్పించబడతాయని పేర్కొన్నారు. ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దుచేసి రైతు సంఘాలు, రెవెన్యూ అధికారులు, మేధావులతో చర్చలు జరిపి ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన అన్ని భూ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, వారికి భూధార్ కార్డును ఇవ్వడం జరుగుతుందన్నారు. ధరణిలో అధికారులకు అధికారాలను తొలగించడం వల్ల భూ సమస్యల పరిష్కారం నిమిత్తం రైతులు, సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, భూ భారతిలో అలాంటి అవసరం లేదని తెలిపారు. కింది స్థాయి అధికారుల వద్ద పొరపాట్లు జరిగితే లేదా పని కాకపోయినా పైస్థాయి అధికారులు న్యాయం చేసే అవకాశం భూభారతిలో ఉందన్నారు. ధరణిలో సాదా బైనామల పరిష్కారానికి ప్రొవిజన్ లేకపోయిందని, కొత్త పోర్టల్‌లో వాటికి పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అధికారులు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, జూన్ 2 తర్వాత జిల్లాలోని అన్ని మండలాల్లోని రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి రైతుల నుంచి సమస్యల దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. ధరణిలో లేని అనేక వెసులుబాట్లు భూ భారతి చట్టంలో ఉన్నాయన్నారు. భూ భారతిలో తహసిల్దార్ వద్దనే చాలా సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇవి కూడా ఉచితంగానే పరిష్కారం అవుతాయన్నారు. అందరికి ఆధార్ కార్డులు ఉన్నట్టే ఇకపై ప్రతీ రైతుకు తన భూమికి సంబంధించిన అన్ని వివరాలతో కూడిన భూదార్ కార్డును అందించడం జరుగుతుందని, జూన్ 2 తర్వాత అధికారులే మీ మీ గ్రామాలకు వచ్చి ఇలాంటి సదస్సులు ఏర్పాటు చేసి సమస్యలపై దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు సదస్సులో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ప్రవీణ్, ఎంపీడీవో, ప్రత్యేక అధికారి, రైతులు పాల్గొన్నారు.



# 28 నుంచి కేయూ డిగ్రీ పరీక్షలు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**



కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల 1,2,3,4,5,6 సెమిస్టర్ల విద్యార్థులకు ఈనెల 28వ తేదీ నుండి పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ముందుగా ఈనెల 21 నుంచి పరీక్షలు నిర్వహించ తలపెట్టిన యూనివర్సిటీ అనివార్య కారణాలకు వాయిదా వేసి.. ప్రస్తుతం 28 నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించిందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి హాల్ టికెట్లు తీసుకోవాలన్నారు. 27వ తేదీన బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాల్ టికెట్లు అందజే యనున్నట్లు తెలిపారు.

# రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమారద్ దీపక్**

**మంచిర్యాల, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

మండలంలోని సారంగపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించారు. రైతు సంక్షేమం దృష్ట్యా జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతుల వద్ద నుండి నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలలో తాగు నీరు, నీడ, ఓఆర్ఎస్, గోనె సంచులు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి, మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామంలో పొలాలలో వరి కోత ప్రక్రియను పరిశీలించారు. వరి కోత సమయంలో హార్వెస్టర్ పంకా వేగం 19గా నిర్వహించాలని, పంట పూర్తిగా కోత దశకు వచ్చిన తరువాత మాత్రమే కోయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలతో రైతులు జాగ్రత్తగా ఉండాలి

- నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు..
- జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస్ రావు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. సంబంధిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ విత్తనాలు సరఫరా జరగకుండా చూడాలన్నారు. రాష్ట్రానికి, దేశానికి వ్యవసాయం ముఖ్యమైన ఆధారం అలాంటి వ్యవసాయం చేసి, ఆరుగాలం కష్టపడే రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై ఉన్నదని, విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలన్నారు. రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని, పి.డియాక్ట్ తప్పదని, షీట్స్ నమోదు చేస్తామని హెచ్చరించారు. మహారాష్ట్రకి జిల్లా ముఖ్య సరిహద్దుగా ఉండడం వల్ల నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉన్నది. ముందస్తు తనిఖీలు, రైతులకు అవగాహన కల్పించడం, డీలర్స్ కు అవగాహన కల్పించడం, సరిహద్దులలో పటిష్టమైన నిఘాతో నకిలీ విత్తనాలు నివారించాలన్నారు. రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్యపరచాలి. గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారిపై నిఘా ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచుకోవాలి. లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దని కోరారు. తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాల్లోకి వచ్చే మధ్యవర్తుల వద్ద విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు. ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్స్ నుండి విత్తనాలు కొనుగోలు చేస్తే మంచిదని సూచించారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల లనుండి ఎక్కువ మొత్తంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని కోరారు. నకిలీ విత్తనాల గురించి,అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి పోలీసులు, వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# పదిలో విద్యార్థిని ప్రతిభ

- 596 మార్కులతో టాపర్‌గా నిలిచిన వైనం

**కర్నూల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**



కర్నూల్ నగరంలోని బాలాజీనగర్‌కు చెందిన నేహా ఎంగలి 10 పరీక్షల్లో 596 మార్కులతో టాపర్‌గా నిలిచారు. నగరంలోని బాలాజీ నగర్‌కు చెందిన సత్య నారాయణ, రజిని కుమార్తె అయిన నేహా ఎంగలి ఓ కార్పొరేట్ స్కూల్లో పదవ తరగతి విద్యను అభ్యసించింది. చిన్నతనం నుంచి ఆటపాటలతో పాటు విద్యల్లో మంచి ప్రావీణ్యం కనబరుస్తూ వస్తుంది. ఈ క్రమంలో ఇటీవల నిర్వహించిన పది పరీక్షల్లో ఏకంగా 596 మార్కులతో ఉత్తీర్ణత సాధించడం పట్ల వారి తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా పాఠశాల యాజన్యంతో పాటు, పలువురు నేహా ఎంగలిని అభినందించారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**



ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ నగర్ పట్టణంలోని ఆర్.టి.సి. ప్రయాణ ప్రాంగణంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఫాతిమా స్వయం సహాయక సంఘం పరిధిలోని అంబేద్కర్ సహాయక సంఘం సభ్యురాలు ఎం.లలిత ఏర్పాటు చేసిన విజయ డైరీ పార్లర్ షాప్‌ను కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సురేష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రోత్సహిస్తుందని, ఈ క్రమంలో తెలంగాణ విజయ డైరీ పార్లర్ షాపులను ప్రారంభించడం ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు. ఈ షాపులో పాలు, పెరుగు, నెయ్యి, పాలకోవా, పన్నీరు, నెయ్యితో తయారు చేసిన ఆహార పదార్థాలు లభిస్తాయని, వేసవిలో ప్రయాణికులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పాల అభివృద్ధి సహకార సంస్థ వారి సహకారంతో ఈ షాపును ప్రారంభించడం జరిగిందని, ప్రయాణికులు మహిళల ఆర్థిక అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, ఎ.పి.ఎం. భూమక్క, సెర్ఫ్ సిబ్బంది, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్సీ



**బెజ్జూర్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

పేదల ఇంట్లో భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. బెజ్జూర్ మండల కేంద్రానికి చెందిన సన్న బియ్యం లబ్దిదారులు పెద్దల శంకర్ సుగుణ దంపతుల ఇంట్లో జిల్లా పాలనాధికారి వెంకటేష్ దోత్రే జాయింట్ కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాలతో కలిసి ఎమ్మెల్సీ దండే విఠల్ ప్రభు త్వం అందిస్తున్న సన్న బియ్యంతో భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలు సగర్వంగా బతికేలా సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## తలమద్రి గ్రామానికి రండి సార్

**ఇచ్చోడ, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

మండలంలోని తలమద్రి గ్రామస్తులు బుధవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి తమ గ్రామాన్ని సందర్శించాలని కోరారు. ఈ సందర్భంగా శాలువతో సన్మానించి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ భగత్ అడేళ్లు, పాముల రవి కుమార్, సుమన్, కొటేశ్వర్, వినోద్, గంగాధర్, శివ పాల్గొన్నారు.

# ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కాగజ్‌నగర్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ పట్టణంలోని జిల్లా విద్య వనరుల కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ శిబిరాన్ని బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న ఈ ఉచిత శిక్షణ రాష్ట్ర విద్యారంగానికే గర్వకారణమని ప్రశంసించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ఉచిత పాలిసెట్, వ్యక్తిత్వ వికాస శిక్షణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నిర్వహింపబడుతోందన్నారు. శిక్షణ ద్వారా విద్యార్థులు ఎలా లాభపడుతున్నారో స్వయంగా విద్యార్థుల స్పందనల ద్వారా తెలుసుకొన్నారు. అనుభవం, అంకిత భావం గల ఈ ఉపాధ్యాయులను సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులను, వ్యక్తిత్వ వికాస నిపుణులు ధర్మపురి వేంకటేశ్వర్లును అభినందించారు. గతేడాది ఈ శిభిరంలో శిక్షణ పొంది ఇంటర్లో రాష్ట్ర ర్యాంకు తెచ్చుకున్న సందం సాయిచరణ్ ను తండ్రి రాజేందర్ ను సత్కరించారు. ఈ శిబిరంలో సర్టిఫైడ్ మోటివేషనల్ స్పీకర్, ప్రభుత్వ ఉపాధ్యాయులు ధర్మపురి వెంకటేశ్వర్లు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. "తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని విద్యార్థులు ముందుకు సాగాలని వేంకటేశ్వర్లు అవగాహన కల్పించారు. .వ్యక్తి అభివృద్ధి చెందితేనే సమాజం మరియు దేశం అభివృద్ధి చెందుతాయి," అని విద్యార్థులను ఉత్సాహపరిచారు. మీ ఎదుగుదలతో అమ్మా, నాన్నలు ఆనంద భాష్పాలు రాల్చాలి..భారత మాత గర్వపడాలని ప్రేరేపించారు. చదువు ద్వారా లక్ష్యాలను సాధిస్తే సమాజంలో ఉన్నత స్థితికి చేరుకొంటుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. శాంతి నెలకొంటుందని తెలిపారు. సమన్వయకర్త కటుకం మధుకర్, ఎంఈవో ప్రభాకర్, ఉపా ధ్యాయులు తిరుపతయ్య, శాంతికుమార్, మోహన్, శ్రీశైలం, వెంకటరమణ, శ్యాంసుందర్ శిబిర నిర్వాహణ తీరును వివరించారు.

## కలెక్టర్‌ను సన్మానించిన సనాతన హిందూ ఉత్సవ సమితి



**ఆదిలాబాద్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

ప్రధానమంత్రి ప్రజాస్వామ్య పరిపాలన ఉత్తమ పురస్కారానికి ఎంపికై ప్రధాని మోడీ చేతుల మీదుగా అవార్డును స్వీకరించిన ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షాకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. బుధవారం సనాతన హిందూ ఉత్సవ సమితి సభ్యులు కలెక్టర్ ను కలిసి సత్కరించారు. ప్రధాని చేతుల మీదుగా అవార్డు స్వీకరిస్తున్న చిత్రాన్ని జ్ఞాపికగా అందజేశారు. సమితి అధ్యక్ష, కార్యదర్శులు ప్రమోద్ కుమార్, మాధవ్, సూర్యకాంత్, రవీందర్ తదితరులు ఉన్నారు.

## సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం

### ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో వయోవృద్ధులు సామాజిక బాధ్యతగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వయోవృద్ధుల సమాఖ్య ఆధ్వర్యంలో ఆదిలాబాద్ వన్ టౌన్ ఎదుట ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీని ఆర్డీఓ వినోద్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. వేసవి కాలం దృష్ట్యా బాటసారులు, ప్రయాణికులకు మజ్జిక అందజేయడం అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. పోలీసులు సైతం సేవా కార్యక్రమాల్లో ముందుంటారన్నారు. భీంపూర్‌కు చెందిన మంద గణేష్ రెండు కిడ్నీలు చేడిపో వడంతో సమాఖ్య తరపున ఆయన భార్యకు ఐదు వేల రూపాయలను అందించారు. డీఎస్పీ జీవన్ రెడ్డి, తదితరులున్నారు.

## పోలీసు ఉద్యోగం సవాళ్లతో కూడుకున్నది

### ఎస్సైగా ప్రమోషన్ పొందిన మజారుద్దీన్‌కు సన్మానం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

ఎస్ఐగా ప్రమోషన్ పొందిన ఎస్డి మజారుద్దీన్ ను బెల్లంపల్లి రూరల్ సిఐ ఆఫీసులో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ అఫ్జలుద్దీన్ మాట్లాడుతూ... నియమ నిబద్ధతతో పోలీస్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం చేస్తూఎస్సైగా ప్రమోషన్ పొందడం ఆయన పనితీరు, మంచితనానికి గుర్తింపు అని కొనియాడారు. పోలీస్ డిపార్ట్మెంట్ ఉద్యోగం సవాళ్ల తో కూడుకొని ఉన్నదన్నారు. అయినా కూడా సవాళ్లను అధిగమించి ఈ స్థాయికి చేరుకోవడం గర్వకారణమన్నారు. ఇంకా భవిష్యతులో మరెన్నో ప్రమోషన్ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తాళ్లగురజాల ఎస్సై రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.





## విద్యార్థులకు సకాలంలో.. యూనిఫాం అందించాలి

### జిల్లా విద్యాధికారి యాదయ్య

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ పట్టణంలోని యూనిఫాం కుట్టుమిషన్ కేంద్రాలు, భవిత కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనిఫాం కుట్టడం పూర్తి చేసి, మే 20వ తేదీలోగా మొదటి జతను విద్యార్థులకు అందించాల్సిందిగా సూచించారు. కుట్టుమిషన్ కేంద్రాల్లో పనిచేస్తున్న స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడిన ఆయన, విద్యార్థుల కొలతలకు తగ్గట్టు యూనిఫాం కుట్టాలన్నారు. ఎలాంటి లోపాలు లేకుండా నాణ్యతతో యూనిఫాంలు తయారు చేయాలని సూచించారు. అంతేకాక, భవిత కేంద్రాన్ని పరిశీలించిన డీఈవో, అక్కడి విద్యార్థులతో మాట్లాడారు. వారి నైపుణ్యాలను పరిశీలించి, హెూమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ నుండి భవిత కేంద్రాల్లోకి విద్యార్థులను చేర్పించడం అభినందనీయమన్నారు. భవిత కేంద్రాల్లోని విద్యార్థులను సాధారణ పాఠశాలల్లో చేర్చేందుకు ఐఇఆర్‌లు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్శనలో విలీన విద్య కోఆర్డినేటర్ కటకం మధుకర్, మండల విద్యాశాఖ అధికారి వాసాలా ప్రభాకర్ ఏపిఎం పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**దండేపల్లి, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

దండేపల్లి మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ సిలివేరి క్రాంతి కుమార్ ఇటీవల ఆటో డ్రైవ్ చేస్తూ ప్రమాదానికి గురై తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రి కర్చులకోసం అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్లు ఆర్థిక సాయంగా యూనియన్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలు ను బుధవారం అంద జే శారు ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు భుక్య రవి బుసర్తి లింగన్న ఐతే సురేష్ లుపాల్గొన్నారు

## సహకార బ్యాంకుల అభివృద్ధితో సేవల విస్తరణ




### జిల్లా సహకార అధికారి రాథోడ్ బిక్కు

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

సహకార బ్యాంకుల అభివృద్ధి ద్వారా సహకార సేవలు విస్తరించడం జరుగుతుందని జిల్లా సహకార అధికారి రాథోడ్ బిక్కు తెలిపారు. ప్రభుత్వం అంతర్జాతీయ సహకార సంవత్సరంగా 2025ను ప్రకటించినందున జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని యూనివర్సల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లో జిల్లా సహకార ఆడిట్ అధికారి షేక్ మహమూద్, బ్యాంకు చైర్మన్ వినయ్ కుమార్, సి.ఈ.ఓ. కె.వి.ఎస్.ఎన్. మూర్తి, బ్రాంచ్ మేనేజర్ ఎం. బాజీరావు లతో కలిసి బ్యాంకు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ సహకార బ్యాంకులను అభివృద్ధి చేసేందుకు సహకార సేవలను మరింత విస్తృత పరిచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డిపాజిట్లపై అన్ని బ్యాంకుల కన్నా ఎక్కువ వడ్డీ ఇవ్వడం జరుగుతుందని, కమర్షియల్ బ్యాంకులతో సమానంగా అన్ని రకాల సేవలు, తక్కువ వార్షిక అద్దెకు లాకర్ల సేవలతో పాటు పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక అభివృద్ధి కొరకు బ్యాంకు తోడ్పాటు అందిస్తుందన్నారు. త్వరలోనే బ్యాంకు ఆన్ లైన్ సేవలు, గూగుల్ పే, ఫోన్ పే సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నామని, లావాదేవీలు మరింత సులభతరం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బసవేశ్వర జయంతిని ఘనంగా జరుపుకోవాలి

**ముథోల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

30న అధికారికంగా నిర్వహించే మహాత్మా బసవేశ్వర జయంతితో పాటు వచ్చే నెల 2న బైంసా పట్టణంలో బసవేశ్వర జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సభ్యులు పిలుపునిచ్చారు. పట్టణంలోని నరసింహ కళ్యాణ మండపంలో బుధవారం మారుతీ పటేల్ అధ్యక్షతన లింగాయత్ సభ్యులు సమావేశం నిర్వహించారు. జయంతి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు తీర్మానం చేశారు. జయంతి ఉత్సవాల్లో ప్రతి మండల కేంద్రంలో నిర్వహించే ఉత్సవాల్లో లింగాయత్ సభ్యులు పాల్గొనాలని వారు సూచించారు.

## ఘనంగా పుస్తక పఠనం

**దండేపల్లి, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

దండేపల్లి మండలం లోని గుడిరేవు ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ పుస్తక పఠనం దినోత్సవంను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రముఖ తెలుగు పుస్తక రచయిత, కవి, ఉపాధ్యాయులైన శ్రీ కొండ జనార్ధన్ గారు వర్చువల్‌లో పుస్తక ఆవశ్యకతను, పుస్తక పఠన మెలకువలను, పుస్తక పఠనం కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి బుచ్చన్న, ఉపాధ్యాయులు శ్యామల, అంగన్వాడి టీచర్ లక్ష్మి, అమ్మ దశ పాఠశాల కమిటీ చైర్మన్ స్వరూప, విద్యార్థులు పాల్గొన్నారు.






(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

మారుమూల గిరిజన ప్రాంతం దేవాపూర్‌లో నాలుగున్నర దశాబ్దాల క్రితం బీర్లా యాజమాన్యం ఓరియంట్ సిమెంట్ కంపెనీని స్థాపించింది. అనతికాలంలోనే ఆసియా ఖండంలో దిగ్గజ సిమెంట్ కంపెనీగా ఎదిగింది. కాని కాలక్రమేణా పెరిగిన ఆర్థిక మాంద్యంతో కంపెనీ కొంత ఆర్థిక నష్టాల్లో కూరకపోయింది. కొంతకాలంగా ఓరియంట్ సిమెంట్ కంపెనీని అదాని కంపెనీ కొనుగోలు చేస్తుందనే ప్రచారం ఊపందుకుంది. ఓరియంట్ సిమెంట్ కంపెనీని గురువారం నుంచి ఆధీనంలోకి తీసుకొని అందరి అనుమానాలకు అదానీ యాజమాన్యం తెరదించింది. గురువారం నుంచి ఓరియంట్ సిమెంట్ కంపెనీకి సంబందించిన లావాదేవీలు, ఆర్థిక వ్యవహారాలు, సంస్థాగత నిర్ణయాలు మొత్తం అదాని గ్రూపునకు అధికారికంగా బదిలీ చేశారు. ఓరియంట్ బోర్డులు ఉన్న చోట అదానీ గ్రూపు పేరుతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. నాలుగున్నర దశాబ్దాలు ఓరియంట్ సిమెంట్ కంపెనీ పేరు నేటి నుంచి కనుమరుగుకానుంది.

**నాలుగు ప్లాంట్లకు విస్తరణ...**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ ఆదివాసీ గిరిజన ప్రాంతంలో 1980లో ఓరియంట్ సిమెంట్ కంపెనీని బీర్లా యజామాన్యం ప్రారంభించింది. నాలుగున్నర దశాబ్దాల కాలంలో నాలుగు ప్లాంట్లకు విస్తరించి సిమెంట్ రంగంలో గణనీయమైన చరిత్రను తిరగరాసింది. 1987లో రెండో ప్లాంట్, 2007లో మూడో ప్లాంట్ ప్రారంభం అయింది. 2023లో నాలుగో ప్లాంట్‌కు అప్పటి రాష్ట్ర మంత్రి కేటీఆర్ భూమి పూజ చేశారు. నాలుగో ప్లాంట్ పూర్తి స్థాయిలో పని పూర్తిచేయకుండానే అదానీ గ్రూపులోకి వెళ్లిపోయింది. ఓరియంట్ యాజమాన్యం నాలుగు ప్లాంట్లే కాకుండా కర్ణాటకలోని చిత్తాపూర్, మహారాష్ట్రలోని జల్‌గాంలో సైతం సిమెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది.

**42 ఏండ్ల కింద ఏర్పాటు..2,300 మంది కార్మికులు...**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కాసిపేట మండలం దేవాపూర్‌లో సీకే బిర్లా గ్రూప్ ఆధ్వర్యంలో 1980లో సిమెంట్ కంపెనీ ఏర్పాటుకు పునాది పడింది. 1982 సెప్టెంబర్‌లో మొదటి ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసి సిమెంట్ ఉత్పత్తిని ప్రారంభించారు. 1996లో సెకండ్ ప్లాంట్, 2007లో థర్డ్ ప్లాంట్ స్టార్ట్ చేశారు. ఒక వైపు సిమెంట్ ఉత్పత్తి చేస్తూనే మరో వైపు 2009లో పవర్ ప్లాంట్‌ను సైతం నిర్మించారు. కంపెనీలో ప్రస్తుతం 265 మంది పర్మినెంట్ కార్మికులు, 300 మంది మేనేజ్‌మెంట్ స్టాఫ్, 1500 మంది కాంట్రాక్ట్ కార్మికులు, 293 మంది లోడింగ్ కార్మికులు ఉన్నారు.

**అమలు కానీ సీకే బిర్లా గ్రూప్ హామీలు...**

కాసీపేట మండలంలో సిమెంట్ కంపెనీ ప్రారంభించిన భూములన్నీ ఆదివాసీలకు చెందిన 1/70 షెడ్యూల్ పరిధిలో ఉన్నాయి. ప్లాంట్ల నిర్మాణం కోసం యాజమాన్యం స్థానిక ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన భూములను సేకరించింది. భూనిర్వాసితులకు ఉద్యోగ, ఉపాధి, విద్య, వైద్యం ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని 1981లోనే హామీ ఇచ్చింది. ఇప్పటికి 42 సంవత్సరాలు గడిచినా.. ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయలేదు. ఈ విషయంలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ కంపెనీ మేనేజ్‌మెంట్ మాత్రం పట్టించుకోలేదు. 2023లో నాలుగో ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆ సందర్భంగా మరో 4 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పరిసర గ్రామాలను పూర్తిగా అభివృద్ధి చేస్తామని, ఇక్కడే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను సైతం గాలికి వదిలేశారు.

**కార్మికుల భవితవ్యంపై ఆందోళన..**

దేవాపూర్‌లోనే నాలుగో ప్లాంట్ నిర్మిస్తామని చెప్పిన సీకే బిర్లా యాజమాన్యం ఇప్పుడు మాటమార్చి కంపెనీనే అమ్మేయడం చర్చనీయాంశమైంది. సీకే బిర్లా యాజమాన్యం ఇప్పటికే అదానీ గ్రూపుతో మొదటి దశ అగ్రిమెంట్ చేసుకొని ఈ కంపెనీ అదానీ గ్రూప్ చేతికి వెళ్తుండడంతో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులతో పాటు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- అదాని గ్రూప్ చేతికి ఓరియంట్ సిమెంట్ కంపెనీ
- 'ఓరియంట్' కార్మికుల భవిష్యత్ ఏంటి?
- దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీని దక్కించుకున్న అదానీ గ్రూప్
- 42 ఏళ్ల కింద ఏర్పాటు.. నాలుగు ప్లాంట్లకు విస్తరణ
- ఓరియంట్ బోర్డులు ఉన్న చోట అదానీ గ్రూపు పేరుతో ఫ్లెక్సీలను ఏర్పాటు
- నేటి నుంచి కపెంనీ లావాదేవీలు, ఆర్థిక వ్యవహారాలు, సంస్థాగత నిర్ణయాలు మొత్తం అదాని గ్రూపునకు అధికారికంగా బదిలీ..
- ప్రభావిత గ్రామాల అభివృద్ధి, కార్మికుల హక్కులు, సంక్షేమంపై ఆందోళన




## మంచిర్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాధ్యతల స్వీకరణ



**మంచిర్యాల, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఏ. వీరయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ నెల 15న జరిగిన న్యాయమూర్తుల బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేసిన బోయ శ్రీనివాసులు నారాయణపేట్కు బదిలీకాగా ఆయన స్థానంలో సికింద్రాబాద్లోని సిటీ సివిల్ కోర్టో పని చేసిన వీరయ్యను నియమిస్తూ ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవరం జగన్, న్యాయవాదులు, సిబ్బంది పుష్పగుచ్చాలు అందించారు.

**జిల్లా జడ్జిని కలిసిన డీసీపీ...**

జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన ఏ. వీరయ్యను బుధవారం డీసీపీ భాస్కర్ కలిసి మొక్కను అందజేశారు. జిల్లాలో జరుగుతున్న నేరాలపై సమీక్షించారు.

## 'మలేషియాలో నృత్య ప్రదర్శనకు ఆహ్వానం

**నటరాజ కళాక్షేత్రం విద్యార్థులకు అవకాశం - 27న ప్రదర్శన**

**జన్నారం, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

మలేషియాలో నృత్య ప్రదర్శన ఇచ్చేందుకు మండల కేంద్రంలోని నటరాజ కళాక్షేత్రానికి చెందిన విద్యార్థులకు అరుదైన అవకాశం లభించింది. మండల కేంద్రంలోప్రారంభమైన నటరాజ కళాక్షేత్రం అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శనకు ఎంపికవడంతో మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 27న కూచి పూడి నృత్య ప్రదర్శన ఇచ్చేందుకు గురువారం మలేషియకు వెళ్లనున్నారు.



## సీజీఆర్ఎఫ్ విద్యుత్ సమస్యల పరిష్కారం

**తాంసి, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

విద్యుత్ వినియోగదారుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకే సీజీ ఆర్ఎఫ్ అని చైర్మన్ ఎరుకల నారాయణ అన్నారు. తాంసి, తలమడుగు, భీంపూర్ మండలాల వినియోగదారులతో భీంపూర్ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి చైర్మ న్ పాటు సభ్యులు హాజరయ్యారు. ఎని మిది ఫిర్యాదులు రాగా వాటిపై సంబంధిత ఏఈలను వివరణ కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, వేదికకు జిల్లా అధి కారులు గైర్హాజరు కావడంపై అసహనం వ్య క్తం చేశారు. కార్యక్రమంలో సభ్యులు రామకృష్ణ, కిషన్, రాజా గౌడ్, డీఈ హరికృష్ణ, ఏ డీఏ శ్రావణ కుమార్, ఏఈలు తిరుపతిరెడ్డి, మనోజ్, శ్రీనివాస్‌అదితరులు పాల్గొన్నారు.




## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో

**బోథ్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**



మండలంలోని నిగిని, కంటేగామా, లంబాడి తండా, కరత్వాడ గ్రామాలను బుధవారం ఎంపీడీవో రమేష్ సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎం పీడీవో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నివాస ఇండ్లను పరిశీలించి, నియమ నిబంధనలను వివరించామన్నారు. కరత్వాడ గ్రామంలో ఉన్న పాఠశాలను సందర్శించి భోజన వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన వంటలను పరిశీలించి భోజనం చేశారు. అమ్మ ఆదర్శ పనులను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కా ర్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

### సింగరేణి ఉపకార వేతనం

## రూ.16 వేలకు పెంపు

**మంచిర్యాల,ఏప్రిల్ 23 (ప్రభాతసమాచారం)**

ఎంసెట్, నీట్, జేఈఈ మెయిన్స్ తదితర ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన సింగరేణి కార్మికులు, అధికారుల పిల్లలకు ఇప్పటి వరకు ఇస్తున్న వార్షిక ఉపకార వేతనాన్ని రూ.10 వేల నుంచి రూ. 16 వేలకు పెంచుతూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. అలాగే ఇప్పటి వరకు దీనికి అర్హతగా 2000లోపు ర్యాంకు తెచ్చుకోవాల్సి ఉండగా... దాన్ని 8000 వరకు పెంచారు. ఈ ఉత్తర్వులు 2024-25 విద్యా సంవత్సరంలో ఆయా ప్రవేశ పరీక్షలకు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు కూడా వర్తిస్తాయని, అన్ని ఏరియాల నుంచి జూన్ 15లోపు దరఖాస్తులు పంపించాలని అధికారులు కోరారు.

## 'మెరుగైన వైద్యం అందడం లేదు'

**బేల, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

పేద వర్గాలకు కనీసం ఆసుపత్రులు కూడా దిక్కులేవని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్, ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి అక్కడ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్వహణ అధ్వానంగా ఉండడంతో తానే స్వయంగా చీపురుతో ఊడ్చారు.ఇటీవల అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకు న్న కౌలు రైతు కోడె గోవిందు కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. జిల్లాలో రైతు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



## సరస్వతి కాలువలో కొట్టుకుపోయిన యువకుడు

**నిర్మల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**



దిలావర్పూర్ మండల కేంద్రానికి చెందిన ఇబ్రహీం దంపతులకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఇబ్రహీం ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గతంలో దిలావర్‌పూర్‌లో ఉండగానే ఇద్దరు కుమారులు చెరువులో పడి మృతి చెందారు. మూడో కుమారుడు సరస్వతి కాలువలో గల్లంతు కావడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.

## వడదెబ్బతో ఆష్టవాసి మృతి

**ముథోల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**



ముధోల్ మండలంలోని ఆష్ట గ్రామానికి చెందిన గుమ్మల గంగారాం (40)అనే యువకుడు వడదెబ్బతో బుధవారం మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం ప్రతిరోజు ఎండలో సైతం చేపలువేటకు వెళ్లి వచ్చేవాడు. మత్స్యకా రుడు కావడంతో వేటాడిన చేపలను ముధోల్ ప్రాంతాలకు వెళ్లి విక్రయించేవాడు. ఎండలో తీవ్ర అస్వస్థకు గురై ముధోల్ లో మృతి చెందారు. ముధోల్ వాసులు కుటుంబీకులకు సమాచారం అందించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.



## శ్రీ రాధాకృష్ణ దేవాలయం
# నూతన విగ్రహ ప్రతిష్ఠ

**ముథోల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

భాగ్యనగర్‌లో శ్రీ రాధాకృష్ణ ఆలయం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి బుధవారం రోజు మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి హాజరయ్యారు. వేద పండితులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అల్లోల మాట్లాడుతూ తాను దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ ఆలయ నిర్మాణానికి 50 లక్ష ల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఇంద్రకరణ్ రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో ఈశ్వర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్,పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి మాజీ జడ్పీటీసీ, రమణ రెడ్డి పీఏసీఎస్ చైర్మన్, రాంచేందర్, శ్రీకాంత్ యాదవ్ మాజీ ఎఎంసీ వైస్ చైర్మ న్ వినయ్, రవి, సత్యనారాయణ, టెంపుల్ మెంబెర్స్, నాయకులు పాల్గొన్నారు.

## కళాజాత బృందంచే అవగాహన



**లక్షెట్టిపేట, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణంలోని మహాలక్ష్మి వాడలో పోలీస్ కళాజాత బృందంచే ప్రజలకు మూఢ నమ్మకాలు, సైబర్ క్రైమ్, ఈవ్ టీజింగ్, గంజాయి, రాష్ డ్రైవింగ్, ఆత్మహత్యలపై అవగాహన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళజాత బృందం నాటక రూపంలో జానపదాలతో ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ... ప్రజల్లో చైతన్యం తేవాలని ప్రజలు అపోహలను నమ్మకూడదన్నారు. పోలీస్ శాఖ అనుక్షణం ప్రజల కోసం పని చేస్తుందన్న విషయం గుర్తు పెట్టుకోవాలని ఎలాంటి సమస్య ఉన్న పోలీస్‌లను సంప్రదించాలన్నారు. పోలీస్ సిబ్బంది, ప్రజలు, కళాజాతర బృందం సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మెరుగైన ఫలితాలు

**నిర్మల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలో సమిష్టి కృషితో మెరుగైన ఫలితాలు సాధించామని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. బుధవారం మామడ మండలంలోని కొరటికల్ గ్రామంలో విద్యా సంవత్సరపు ముగింపు కార్యక్రమానికి హాజరై విద్యార్థులను అభినందించారు. పోషకులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య మంచి భోజనం అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రమణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**



భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి అమలు చేస్తుందనీ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కులపై మండల రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని సండ్రోన్ పల్లి రైతు వేదికలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై బుదవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంతో భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, చట్టంలోని ప్రతి అంశాన్ని, ప్రతి హక్కును ప్రతి రైతు పూర్తిగా తెలుసుకోవాలని కోరారు. ఈ చట్టంలో హక్కులు, రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం జరుగుతుందన్నారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిష్కారానికి అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, భూధార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వర్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అవకాశం వంటి అంశాలను పొందు పర్చడం జరిగిందని వివరించారు. భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఏప్రిల్ 30 వరకు జిల్లాలోని అన్ని మండలాలలో సదస్సులు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఇందు కొరకు కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేసిన మండలంలో జూన్ 2 వరకు సమస్యలు పరిష్కరించి, మిగిలిన మండలాలలోని సమస్యలను గుర్తించి, ఆగస్టు 15 లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, సర్వే ప్రక్రియలో సంబంధిత సర్వేయర్లు, ఇతర అధికారుల నియామకంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని, రైతులకు పట్టాభూమి, లావుని పట్టా, ఇతర రకాల భూములకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ ఆదేశాలు, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, టైటిల్, పొసెషన్ సంబంధిత సమస్యలు, కోర్టులో కొనసాగుతున్న కేసులను మినహాయించి, మిగిలిన వాటిని పరిష్కరించడం జరుగుతుందని వివరించారు.

# రైతుల సంక్షేమం కోసం భూభారతి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

రైతులు భూ సమస్యలకు కావు లేకుండా ప్రభుత్వం భూభారతీనీ ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామంలో రైతు వేదికలో బుధవారం భూభారతి ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరై మాట్లాడారు. భూ సమస్యలను పరిష్కరించడంలో భూభారతి కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. భూ భారతి ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు తగినంత అవగాహన అవసరమన్నారు. అందుకోసమే అవగాహన సదస్సులు జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ మోతిలాల్, బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, కాసిపేట తహసిల్దార్ భోజన్న, వ్యవసాయ అధికారులు, కాసిపేట కాంగ్రెస్ అధ్యక్షుడు రత్నం ప్రదీప, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కేకే-5 గని సమీపంలో బుంగ
### పూడ్చివేత చర్యలు చేపట్టిన అధికారులు

**మందమర్రి, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

మందమర్రి ఏరియాలోని కేకే-5 గని సమీపంలోని మంకీ ఫుడ్ కోర్టు వద్ద బుధవారం పెద్ద బుంగ డింది. గతంలో 15 సంవత్సరాల క్రితం మూసి వేసిన కేకే 5ఏ గనికి సంబంధించిన ఎయిర్‌షాఫ్ట్‌గా బుంగ పడిన ప్రాంతాన్ని అధికారులు గుర్తించారు. అక్కడ పది మీటర్ల లోతు బుంగ పడింది. వెంటనే విషయం తెలుసుకున్న అధికారులు పూడ్చివేత చర్యలు చేపట్టారు. ఎయిర్ షాఫ్ట కింద కేకే 5 గనికి సంబంధించి బొగ్గు పిల్లర్ ఉండడంతో దాన్ని తీయడం వల్ల బుంగ పడినట్లు తెలుస్తుంది. ఇప్పటికే అధికారులు మూసివేసిన కేకే 5ఏ పరిసర ప్రాంతాలను నిశితంగా పరిశీలిస్తూ కేకే 5 గనిలో బొగ్గు ఉత్పత్తి చేపడుతున్నారు. ఎయిర్ షాప్ట ఐదున్నర మీటర్ల వెడల్పు, 66 మీటర్లలోతు ఉండేదని తెలుస్తుంది. దీంతో ప్రమాదం లేనప్పటికి బుంగను పూడుస్తున్నారు.

## మెరుగైన వైద్యం అందించాలి

**నిర్మల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా దిమ్మదుర్తి గ్రామానికి చెందిన గంగుబాయి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కొట్టే శేఖర్ తదితరులు ఉన్నారు.



# బీసీ కులాల అభివృద్ధికి కృషి చేద్దాం



**నిర్మల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

బీసీ కులాల అభివృద్ధికి కృషి చేద్దామని ఎంసీ లింగన్న సూచించారు. జిల్లా కేంద్రంలోని విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘ భవనంలో బుధవారం జిల్లా బీసీ కుల సంఘాల సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతీబా పూలే, సావిత్రీబాయి పూలె దంపతుల విగ్రహాలను ప్రతిష్ఠించడం, బీసీ భవన్ ని ర్మాణానికి స్థల సేకరణ, బీసీల ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధికి చేపట్టాల్సిన పనులపై చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎంసీ లింగన్న, ప్రధాన కార్యదర్శిగా అమరవేణి నర్సాగౌడ్, సహాధ్యక్షులుగా అనుముల భాస్కర్, కార్యనిర్వహణ అధ్యక్షుడిగా ఈసవేణి మనోజాదవ్, కోశాధికారిగా భూసారపు గంగాధర్, అదనపు కార్యదర్శిగా యాటకారి సాయన్న, ఉపాధ్యక్షులుగా గణేశ్, వెంకటి, ప్రభాకర్, శ్రీనివా స్, రాజేశ్వర్, కార్యదర్శులుగా నరేందర్, సాయి, కిషన్, గణేశ్, రమేశ్, న్యాయ సలహాదారులుగా రాజశేఖర్, అర్చన, రమణగౌడ్, మీడియా కార్యదర్శిగా పోశెట్టి, సంయుక్త కార్యదర్శులుగా నర్సయ్య, రాజేందర్ గౌడ్, శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా ఆర్.శ్రీధర్, కే శ్రీధర్, మరో 20 మందిని కార్యవర్గ, గౌరవ సలహా సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా కార్యవర్గాన్ని పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.











**కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిని వివిధ సంఘాలు, పార్టీలు ముక్తకంఠంతో ఖండించాయి. బుధవారం జిల్లా వ్యాప్తంగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి, మౌనం పాటించి అమరులకు నివాళు లర్పించారు. ఉగ్రవాదులను గుర్తించి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.**

### ఉగ్రదాడిని నిరసిస్తూ

# ఉమ్మడి జిల్లాలో కొవ్వొత్తు ర్యాలీ

- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు
- పహల్గాం మృతులకు ఘన నివాళి..
- కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ముక్తకంఠంతో ఖండించిన వివిధ సంఘాలు, పార్టీలు
- ఉగ్రవాదులను గుర్తించి కఠిన శిక్ష విధించాలని డిమాండ్
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసనలు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడిని నిరసిస్తూ మంచిర్యాలలో ఐఎంఏ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దాడిలో చనిపోయిన వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రమణ మాట్లాడుతూ... దాడి వెనుక పాక్ లాస్కరే సంస్థ హస్తం ఉందని, ఈ ఉగ్రవాదుల దాడి దేశద్రోహుల చర్య అని అన్నారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ విశ్వేశ్వర రావు, కోశాధికారి డాక్టర్ స్వరూప రాణి, పట్టణంలోని వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో...**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన పర్యాటకులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం చైర్ పర్సన్ వి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదులను కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని, భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

**పహల్గామ్ ఉగ్రదాడిని నిరసిస్తూ క్యాండిల్ ర్యాలీ...**

జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడి వెనుక పాక్ లాస్కరే సంస్థ హస్తం ఉన్నదని, ఆ దాడిలో చనిపోయిన వారికి మాజీ సర్పంచ్ మల్లెతుల రాజేంద్రపాణి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించారు. ఉగ్రవాదుల దాడి దేశద్రోహుల చర్య అని, పాకిస్తాన్ పిరికిపందల చర్యగా ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు సందనవేణి శ్రవణ్, రాజు, క్రాంతి, అఖిల్, శ్రీనివాస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**రామకృష్ణాపూర్ పట్టణంలో...**

పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా రామకృష్ణాపూర్ పట్టణంలో బుధవారం బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కమల, హస్తం నేతలు మాట్లాడుతూ పహల్గాం ఘటన పిరికిపంద చర్య అని మండిపడ్డారు. అందరం సంఘటితంగా ఉండే సమయం పేర్కొన్నారు. దాడిలో చనిపోయిన వారికి కొవ్వొత్తుల నివాళులర్పించడం జరిగింది. వారి ఆత్మ శాంతి కలగాలని కోరుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు.

**ముథోల్‌లో కొవ్వొత్తుల ర్యాలీ...**

కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ మృతులకు సంతాపం తెలుపుతూ బుధవారం కుంటాల మండల కేంద్రంలో పహాల్‌గామ్‌లో ఉగ్రవాదులు పాల్పడిన దుశ్చర్యపట్ల నిరసన వ్యక్తం చేస్తూ, అమరవీరులకు నివాళులు అర్పించి, కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ఆయన మాట్లాడారు. ఉగ్రదాడిని ప్రపంచ దేశాలు ఖండించాయని, అమెరికా బ్రిటన్ జపాన్ ఆస్ట్రేలియా రష్యా తో పాటు పలు దేశాలు భారత్‌కు మద్దతు ప్రకటించాయన్నారు. త్వరలోనే ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకుంటామని, పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. హిందువులంతా ఒక్కటై, దేశాన్ని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**ఖానాపూర్ నియోజకవర్గంలో..**

జమ్మూ కాశ్మీర్ పహల్గాం పర్యాటకులపై ఉగ్రదాడులు అమానుషమని నిరసిస్తూ, నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలో నిరసన, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బుధవారం పట్టణంలోని ఎన్టీఆర్ చౌక్ నుంచి తెలంగాణ చౌక్ వరకు ఈ ర్యాలీ, నిరసన నిర్వహించారు. ఉగ్రవాదులు పర్యాటకులపై ఇలాంటి దాడులు ముక్త కంఠంతో నిరసిస్తున్నామని పలువురు వ్యక్తులు అన్నారు. తప్పకుండా ఉగ్రవాదులు తగిన మూల్యం చెల్లించుకుంటారని, వారిని ఎట్టి పరిస్థితుల్లో వదలొద్దని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి భూక్య ఝాన్సన్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, బిజెపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్, మంత్ర రాజ్యం సురేష్, పడాల రాజశేఖర్, నాయిని సంతోష్, మని చరణ్, నేత శ్యామ్, గౌరీకర్ రాజు, శ్యాం, శ్రీనివాస్, రాజు పలువురు నాయకులు ఉన్నారు.











### నిర్మల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా

# ఎస్.శ్రీవాణి బాధ్యతల స్వీకరణ

**నిర్మల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఎస్.శ్రీవాణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు జిల్లా జడ్జిగా పనిచేసిన కర్ణ కుమార్ రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. సిటీ సివిల్ కోర్టులో విధులు నిర్వహించిన శ్రీవాణి బదిలీపై నిర్మల్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆమెను పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# 27న పోలీస్ మెగా వైద్య శిబిరం

**మంచిర్యాల, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

మాదారం పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో పోలీసులు 'మీకోసం' కార్యక్రమంలో భాగంగా ఈనెల 27న మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఎస్సై సౌజన్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోగల నర్సాపూర్, ఎంవీకే 3 ఇంక్లైన్, నీలాయిపల్లి గిరిజన గ్రామాల ప్రజల కోసం ఈ మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# రాజ్యంగాన్ని అవమానపరిచింది కాంగ్రెస్సే

### ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

**ముథోల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

భారత రాజ్యాంగం రచించిన అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా కాంగ్రెస్ పార్టీ వివరి స్తుందని అటువంటి పార్టీలకు ప్రజలే బుద్ధి చెప్పాలని బీజేపీ ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. బుధవారం నిర్మల్ పట్టణంలో బీజేపీ సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఆశల సాధనకు కృషి చేస్తుందని గుర్తు చేశారు. మహిళలకు రాజకీయాల్లో ప్రాధాన్యం, 370 ఆర్టికల్ రద్దు, దేశ భద్రత ప్రజాస్వామ్య పరిరక్షణ, వ్యవసాయ అభివృద్ధి వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తుందని దీన్ని ప్రజల్లోకి బీజేపీ నాయకులు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రావుల రామ్‌నాథ్, రాజు, రాచకొండ సాగర్, అలివేలు ఉన్నారు.



# ఉరేసుకుని బలవన్మరణం

**నర్సాపూర్ (జి), ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రానికి చెందిన తోకల సాయన్న అలి యాస్ భోజన్న మద్యం మత్తులో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై సాయికిరణ్ తెలిపిన వివరాల మేరకు.. నర్సాపూర్ (జి) మండల కేంద్రానికి చెందిన తోకల సాయన్న అలియాస్ భోజన్న (55) స్థానిక జెడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత 35 సంవత్సరాలుగా తాత్కాలిక అటెండర్‌గా పనిచేస్తున్నాడు. 2నెలల నుంచి పనికి వెళ్లడం మానేసి మద్యానికి బానిసయ్యాడు. మద్యం మత్తులో రేకులషెడ్డులో మంగళవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సాయన్న కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.





## 1000 కోట్లతో డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహాభారత'

బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ ప్రస్తుతం 'సితార్ జమీన్ పర్' సినిమాతో బిజీగా ఉన్నారు. తరచూ ఈ ప్రాజెక్టుకి సంబంధించిన కొత్త అప్డేట్ లు సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అమీర్ ఖాన్ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహాభారత' పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. చాలాకాలంగా అమీర్ ఖాన్ అతిగొప్ప ఇతిహాసమైన 'మహాభారతాన్ని' వెండితెర పై చూపించాలని ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ గురించి అమీర్ ఖాన్ మాట్లాడుతూ.. నేటి తరానికి మహా భరతాన్ని అందించాలనేది తన కల అని చెప్పారు . ఈ ఏడాది దీనికి సంబంధించిన పనులను ప్రారంభించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. దీని స్క్రిప్టింగ్ కి కొన్నిసంవత్సరాలు పడుతుందని.. ఒకే సినిమాలో స్టోరీ అంతా చూపించలేమని అన్నారు. ఆస్కార్ విన్నింగ్ ఫిల్మ్ 'లార్డ్ ఆఫ్ ది రింగ్స్' తరహాలో సీరీస్ లుగా అందించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఎంతోమంది డైరెక్టర్స్ ఈ ప్రాజెక్ట్ కోసం వర్క్ చేయనున్నారు. స్టోరీ రాసుకున్న తర్వాత పాత్రలకు సరిపోయే నటీనటుల ఎంపిక చేస్తాము. అమీర్ ఈ చిత్రంలో నటిస్తాడా లేదా? అని ఇంకా నిర్ణయించుకోలేదని చెప్పారు. అమీర్ ఖాన్ గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ గురించి ఆలోచిస్తున్నారు. ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ కోసం 2018లో రాకేష్ శర్మ బయోపిక్ నుంచి కూడా తప్పుకున్నట్లు వార్తలు వచ్చాయి. అమీర్ ఖాన్ దాదాపు రూ. 1000 కోట్ల భారీ బడ్జెట్ తో 'మహాభారతాన్ని' రూపొందించనున్నట్లు సినీ వర్గాల్లో టాక్. ఇదిలా ఉంటే.. 2022లో 'లాల్ సింగ్ చద్దా' ఊహించని పరాజయంతో కొంతకాలం బ్రేక్ తీసుకున్న అమీర్.. ప్రస్తుతం 'సితారే జమీన్ పర్' చేస్తున్నారు. 2007 లో వచ్చిన సూపర్ హిట్ తారే జమీన్ పర్ సీక్వెల్ గా ఈ చిత్రం రూపొందుతోంది.



## రెడ్ బికినీలో రాశి గ్లామర్ షో..





నటి రాశి ఖన్నా లేటెస్ట్ ఫొటోలు షేర్ చేసింది. రెడ్ స్విమ్ సూట్ లో రాశి హాట్ ఫోజులు సోషల్ మీడియాను హీటెక్కిస్తున్నాయి. ఈ ఫొటోలు మీరు చూశారా..? తరచూ సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫొటోలతో రాశి అందాల ఆరబోత చేస్తుంది రాశి. తాజాగా రెడ్ బికినీలో రాశి హాట్ ఫోజులు నెట్టింట వైరల్ అవుతున్నాయి. బ్యాక్ అందాలు చూపిస్తూ గ్లామర్ డోస్ పెంచేసిన బ్యూటీ ప్రస్తుతం సినిమాల్లో ఎక్కువగా కనిపించకపోయినా.. తరచూ సోషల్ మీడియాలో గ్లామరస్ ఫొటోలతో సందడి చేస్తుంది. తెలుగులో సుప్రీం, జై లవ కుశ, బెంగాల్ టైగర్, ప్రతిరోజు పండగే, హైపర్ సినిమాలతో ఫుల్ క్రేజ్. తెలుగుతో పాటు హిందీలోనూ సత్తా చాటిన ముద్దుగుమ్మ.. ఇటీవలే హిందీలో 'The Sabarmati Report' సినిమాతో సూపర్ హిట్. ప్రస్తుతం తెలుగులో 'తెలుసు కదా' మూవీ చేస్తున్న బ్యూటీ

## 796లో కీర్తికి చోటు..!

'మహానటి' ఫేం కీర్తి సురేష్ బేబీ జాన్ సినిమాతో హిందీలో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా నిరాశ పరిచిన హిందీలో ఆఫర్లను సొంతం చేసుకుంటూనే ఉంది. ప్రస్తుతం ఒక హిందీ వెబ్ సిరీస్ లో నటిస్తున్న కీర్తి సురేష్ ప్రస్తుతం రెండు హిందీ సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని తెలుస్తోంది. మరోవైపు తమిళంలోనూ కీర్తి సురేష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను చేస్తుంది. ఈ మధ్య కాలంలో కీర్తి సురేష్ తెలుగు సినిమాల్లో ఎక్కువగా కనిపించకపోవడంతో ఆమె అభిమానులు అసంతృప్తితో ఉన్నారు. ఎట్టకేలకు కీర్తి సురేష్ తెలుగు సినిమాలో కనిపించబోతుంది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందబోతున్న తెలుగు - తమిళ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా ఎంపిక అయిందనే వార్తలు వస్తున్నాయి. వెంకీ అట్లూరి దర్శకత్వంలో గత ఏడాది వచ్చిన లక్కీ భాస్కర్ మంచి విజయాన్నిసొంతం చేసుకుంది. ఆర్థిక నేరాలకు సంబంధించిన కథతో ఆ సినిమాను రూపొందించిన వెంకీ అట్లూరి కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకున్నాడు. దుల్కర్ సల్మాన్ నటించిన ఆ సినిమా తెలుగు, తమిళ్, మలయాళంలో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. హిందీ వర్షన్‌కి ఓటీటీలో మంచి స్పందన దక్కింది. అందుకే వెంకీ అట్లూరి తదుపరి సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. కాస్త గ్యాప్ తీసుకున్న వెంకీ అట్లూరి తదుపరి సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ మొదలు పెట్టాడు. సినీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం తమిళ్ స్టార్ హీరో సూర్యతో వెంకీ సినిమా ఉండబోతుంది.సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో ద్వి భాష చిత్రంగా రూపొందబోతున్న ఈ సినిమాకు '796 సీసీ' అనే టైటిల్‌ను ఖరారు చేశారని తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మారుతి కార్ల కంపెనీ భారతదేశంకు రావడం వెనుక జరిగిన ఒక ఆసక్తికర కథాంశంను ఈ సినిమాతో దర్శకుడు చూపించబోతున్నాడు. 796 సీసీ అనేది మారుతి కారు ఇంజన్ కెపాసిటీని చూపిస్తుందని సమాచారం అందుతోంది. సూర్య గతంలో ఆకాశమే నీ హద్దురా అనే బయోపిక్‌ను చేశాడు. ఆ సినిమాకు మంచి స్పందన దక్కింది. ఈ సినిమా మాత్రం పూర్తిస్థాయి బయోపిక్ కాకుండా వాస్తవ ఘటనలను తీసుకుని కల్పిత పాత్రలతో, కల్పిత సన్నివేశాలతో రూపొందించబోతున్నారట.ఈ సినిమాలో సూర్యకు జోడీగా కీర్తి సురేష్‌ను హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లు సమాచారం అందుతోంది. గతంలో వెంకీ అట్లూరి దర్శకత్వంలో కీర్తి సురేష్ నటించింది. వీరిద్దరి కాంబోలో రంగ్ దే సినిమా వచ్చింది. నితిన్ హీరోగా నటించిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచింది. అయినా మరోసారి కీర్తి సురేష్ తో వర్క్ చేసేందుకు వెంకీ అట్లూరి ఆసక్తి కనబర్చాడు. వచ్చే నెలలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కాబోతున్న ఈ సినిమా గురించిన మరిన్ని విషయాలను త్వరలోనే వెల్లడించే అవకాశాలు ఉన్నాయి. సూర్య మొదటి డైరెక్ట్ తెలుగు సినిమా అంటూ ప్రచారం జరుగుతోంది. ఈ మధ్య కాలంలో తమిళ్ హీరోలు ఇలా ద్వి భాషా చిత్రాలు చేసి విజయాలను సొంతం చేసుకున్నారు. కనుక 796 సీసీతో సూర్య, కీర్తి సురేష్‌లు విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి.




## ఒకరికి బదులు మరొకరు పరీక్ష రాస్తూ..

**నిర్మల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సీ పరీక్షను ఒకరికి బదులు మరొకరు రాస్తూ ఇన్విజిలేటర్కు పట్టుబడిన ఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ రాజేశ్ మీనా బుధవారం వివరాలు వెల్లడించారు. స్థానిక సోమవార్పేట్లో గల ప్రభుత్వ బాలికల హైస్కూల్లో ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సీ పరీక్ష నిర్వహిస్తున్నారు. దాసర్ల రత్నాకర్ అనే వ్యక్తి పరీక్ష రాయాల్సి ఉండగా అతని స్థానంలో కందుల జయవర్ధన్ పరీక్షకు హాజరయ్యాడు. ఇన్విజిలేటర్ అతని హాల్టికెట్ తనిఖీ చేయగా పట్టుబడ్డాడు. వెంటనే పట్టణ పోలీసులకు సమాచారం అందజేయగా అక్కడకు చేరుకుని రత్నాకర్, జయవర్ధన్లపై కేసు నమోదు చేయడంతో పాటు ఎగ్జామ్ పేపర్, హాల్ టికెట్ సీజ్ చేశారు.

## దేశీదారు స్వాధీనం



**తాంసి, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
తాంసి మండలం లింగుగూడలో గల ఓ బెల్టు షాపులో ఈనెల 16న మహారాష్ట్ర నుంచి దేశీదారు తీసుకొచ్చి విక్రయిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు. 280 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించారు. అదే విధంగా ఆదిలాబాద్ రూరల్ మండలం భీంసరి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇటీవల 500 దేశీదారు బాటిళ్లు తీసుకొస్తుండగా పక్కా సమాచారం మేరకు ఎక్సైజ్ అధికారులు దాడిచేసి పట్టుకున్నారు. అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ఆదిలాబాద్ పట్టణంలోని రెండవ పోలీస్ స్టేషన్ పరిధిలో బెల్టుషాపు నిర్వహిస్తున్న ఇద్దరిపై స్థానిక పోలీసులు ఇటీవల కేసులు నమోదు చేశారు. అలాగే టూటౌన్ పరిధిలో వడ్డెర కాలనీ తదితర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న బెల్టుషాపులపై దాడులు చేశారు.

## కోర్టుకు గైర్హాజరు అవుతున్న వ్యక్తి అరెస్ట్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాజీవ్నగర్కు చెందిన ఇడిగినాలా సుధాకర్ అనే వ్యక్తిని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. కొంతకాలంగా కోర్టు వాయిదాలకు గైర్హాజరవుతూ తప్పించుకు తిరుగుతున్న సుధాకర్ను అరెస్టు చేసి బెల్లంపల్లి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్తెలిపారు. సుధాకర్ పై విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారునీ అడ్డుకున్న కేసు నమోదు అయిందనీ తెలిపారు. అట్టి కేసులో అతను కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకొని తిరుగుతుండడంతో అతన్ని అరెస్టు బెల్లంపల్లి జడ్జి ముందు హాజరు పరిచి ఆసిఫాబాద్ సబ్ జైలుకు తరలించినట్లు తెలిపారు.



# కప్పర్ల గ్రామంలో భారీ అగ్నిప్రమాదం

**తాంసి, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కప్పర్ల గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగి పశువుల కొట్టం, మూడు మ్యాక్స్ వాహనాలు దగ్ధమైన ఘటన బుధవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు బొమ్మని బుచ్చన్న పశువుల కొట్టం గ్రామ శివారులో ఉంది. గ్రామానికి చెందిన పలువురు తమ వాహనాలను సైతం పశువుల కొట్టం దగ్గరే నిలిపి ఉంచుతారు. ఈక్రమంలో బుధవారం మధ్యాహ్నం ఒక్కసారిగా పశువుల కొట్టంలో అగ్ని ప్రమాదం జరిగి పెద్దఎత్తున మంటలు వ్యాపించాయి. దీంతో పశువుల కొట్టం పూర్తిగా దగ్ధమైంది. పక్కనే పార్కింగ్ చేసిన మూడు మ్యాక్స్ వాహనాలకు సైతం మంటలు వ్యాపించాయి. రెండు మ్యాక్స్ వాహనాలు పూర్తిగా దగ్ధం కాగా మరొక వాహనం పాక్షికంగా కాలిపోయింది. ఫైర్ ఇంజన్ వచ్చే వరకు గ్రామస్తులు వ్యవసాయ బోర్ మోటార్ ద్వారా నీళ్లను చల్లి మంటలు అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. అగ్ని ప్రమాదంలో పశువుల కొట్టంలో



ఉన్న పైపులు, స్పింక్లర్లు, పశుగ్రాసం, వ్యవసా య సామగ్రి, మందులు, ఎరువులు, విద్యుత్ మోటార్లు ఇతర సామగ్రి పూర్తిగా కాలిపోయాయి. గ్రామానికి చెందిన గండ్రత్ కృష్ణకుమార్, గండ్రత్ అభిలాష్, దారుట్ల ప్రవీణ్కు చెందిన మ్యాక్స్ వాహనాలు కాలిపోగా మొత్తంగా రూ.23 లక్షలకుపైగా ఆస్తినష్టం వాటిల్లింది. అగ్నిప్రమాదం ఘటన స్థలాన్ని ఆస్ఐ సంతోష్ పరిశీలించి పంచనామా నిర్వహించారు. కాగా ప్రభుత్వం తరపున సాయం అందించి ఆదుకోవాలని రైతు బుచ్చన్న కోరుతున్నాడు. మ్యాక్స్ వాహన యజమానులకు సైతం సాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# టిప్పర్ ఢీకొని రిటైర్డ్ టీచర్ దుర్మరణం






**ఆదిలాబాద్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చౌరస్తాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బుధవారం ఒకరు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ ఘటనపై పోలీసుల వివరాల ప్రకారం.. దేవోళ్ళ నారాయణ(63) అనే రిటైర్డ్ ఉపాధ్యాయుడు మార్నింగ్ వాక్ ముగించుకొని విద్యానగర్ కాలనీలోని తన ఇంటికి స్కూటీపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో కలెక్టర్ చౌరస్తాలో నారాయణ పక్క నుంచి వచ్చిన టిప్పర్ ముందుకు వెళ్తున్న క్రమంలో నారాయణను ఢీ కొట్టింది. కలెక్టర్ చౌరస్తా మూల మలుపు వద్ద టిప్పర్ వాహనం ఢీ కొట్టిన ప్రమాదంలో టైర్ల కింద పడి నారాయణ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడని పోలీసులు తెలిపారు. ఇది ఇలా ఉంటే కలెక్టర్ చౌరస్తాలో తరచు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని.. చౌరస్తా సర్కిల్ను మరింత విశాలంగా పెంచడం, ప్రధాన కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్ పెట్టకపోవడంతో ఈ ప్రమాదాలు తరుచూ జరుగుతున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విశాలంగా ఉన్న సర్కిల్ను తగ్గించి, ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

**లక్ష్మణచాంద, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**



కుటుంబ కలహాలతో తీవ్ర మనస్తాపానికి గురైన యువకుడు కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ రూరల్ మండలంలోని మూటాపూర్ గ్రామానికి చెందిన పులి పెద్దన్న (32)కు నిర్మల్ శాంతినగర్కు చెందిన లక్ష్మితో ఐదేళ్ల క్రితం వివాహం జరిగింది. గత కొన్ని రోజులుగా భార్యాభర్తల మధ్య తరుచుగా గొడవలు జరుగుతున్నాయి. దీంతో భార్య లక్ష్మి తల్లి గారింటికి వెళ్లిపోయింది. ఈనెల 21న పెద్దన్న తన భార్యను తీసుకురావడానికి వెళ్లగా భార్య లక్ష్మి, ఆమె బంధువులు కలిసి పెద్దన్నపై దాడి చేశారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన పెద్దన్న సరస్వతి కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం మండలంలోని రాచాపూర్ సమీపంలోని సరస్వతి కాలువలో మృతదేహం లభ్యమైంది. పెద్దన్న తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాలిక్ రెహమాన్ తెలిపారు.

### ఇంటర్ పరీక్షలో ఫెయిల్..

## మనస్థాపంతో విద్యార్థిని ఆత్మహత్య

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని గోదావరి రోడ్డు కు చెందిన ఇంటర్ విద్యార్థిని పందిరి అశ్విత (17) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సురేష్ బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మృతురాలు పట్టణంలోని వాగేశ్వర జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోందని, మంగళవారం విడుదల చేసిన పరీక్ష ఫలితాల్లో మృతురాలు ఇంగ్లీష్ ప్రాక్టికల్స్లో ఫెయిల్ అయినందున మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకుందన్నారు. తండ్రి భూమయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.





## పేకాట స్థావరంపై దాడి..

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తా సమీపంలోని నిర్మానుష్య ప్రదేశంలో పేకాట స్థావరంపై బుధవారం ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో దాడి చేసి పేకాట ఆడుతున్న తుమ్మల సునీల్, సనీర్, తిరుపతి, గౌరువంతుల ప్రశాంత్, కడమండ్ల శేఖర్, రాచర్ల రాకేష్, ముప్పు శ్రీధర్, పేరం పోచం అనే 9 మందిని పట్టుకోని వారివద్ద నుండి రూ. 3470/-నగదు 5 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## చెట్టును ఢీకొట్టిన కారు

**కడెం, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**



మండలంలోని దోస్తీనగర్ సమీపంలో కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హాజీపూర్కు చెందిన దముఖ శివకృష్ణ తన కుమా రుడు శ్రీశాంత్తో కలిసి తన కారులో జన్నారం నుంచి కడెం మండలంలోని నచ్చన్ఎల్లాపూర్ వెళ్తుండగా మార్గ మధ్యలో దోస్తీనగర్ సమీపంలోని ఐ లవ్ కవ్వాల్ లోగో వద్ద కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమా దంలో శివకృష్ణకు తీవ్ర గాయాలు కాగా,శ్రీశాంత్కు స్వల్పగాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు జన్నారం ఆసుపత్రికి తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి బైపాస్ రోడ్డులో రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. బెల్లంపల్లి టూటౌన్ ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాలలోని సంజీవయ్య కాలనీకి చెందిన తాడూరి నరేష్ (38) మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగజ్నగర్కు బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి మంచిర్యాలకు వెళుతుండగా బెల్లంపల్లిలో గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. మంచిర్యాల వైపుకు కాలినడకన వస్తుండగా సబ్ స్టేషన్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. మృతుడి తండ్రి గతంలోని చనిపోయాడు. తల్లి విజయలలితో మంచిర్యాలలో ఉంటున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.




# భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## అవగాహన సదస్సులో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి (ఆర్వోఆర్) చట్టం నిలుస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం భైంసా మండలంలోని వానల్ పాడ్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి చట్టం ద్వారా భూ రికార్డుల నిర్వహణను సమర్థవంతంగా చేయడం సాధ్యమవుతుందని తెలిపారు. భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా ఉండేలా ఈ చట్టం రూపొందించబడిందని అన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులను నియమించడం ద్వారా భూసమస్యల పరిష్కారానికి వారు ప్రత్యక్షంగా బాధ్యత వహించనున్నట్లు పేర్కొన్నారు. భూభారతి చట్టాన్ని రూపొందించేందుకు అనేక రాష్ట్రాల భూ చట్టాలను విశ్లేషించి, నిపుణులు, రెవెన్యూ అధికారులు దీని రూపకల్పనలో భాగస్వాములైనట్లు వెల్లడించారు. గతంలో భూ సమస్యల కారణంగా చాలా మంది ప్రజలు కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చిందని, భూభారతితో అలాంటి సమస్యలు తలెత్తే అవకాశం లేదని అన్నారు. సాదాబైనమా ప్రక్రియను తిరిగి అమలులోకి తీసుకురానున్నామని, భూ కమతాలకు భూధార్ కార్డుల పంపిణీ, భూముల మ్యాపింగ్ సదుపాయాలు భూభారతి ద్వారా లభించనున్నట్లు వివరించారు. సమస్యల పరిష్కారానికి అధికారులకు నిర్దిష్ట గడువు విధించామని తెలిపారు. అనంతరం రైతులు, ప్రజలు సదస్సులో తమ సమస్యలపై అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# విగ్రహాల ఏర్పాటుకు సమష్టిగా కృషి చేద్దాం

## ఐక్యవేదిక నాయకులు తీర్మానం

**నిర్మల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలో బీసీ నాయకులంతా సమష్టి కృషితో బీసీ సామాజిక స్ఫూర్తి దాతల విగ్రహాలను ఏర్పాటు చేసుకుందామని ఐక్యవేదిక నాయకులు తీర్మానం చేశారు. పట్టణంలోని పెన్షనర్ల భవనంలో బీసీ ఐక్యవేదిక సమావేశం నిర్వహించి నిర్మల్ జిల్లా కేంద్రంలో బీసీ భవన నిర్మాణంతో పాటు మహనీయులైన మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి విగ్రహాలను ఏర్పాటు చేయాల్సినందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. బీసీల్లో ఐక్యత సాధించి హక్కుల కోసం అందరం కూడా పోరాడాలని వారు పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోగా ఐక్యవేదిక జిల్లా కన్వీనర్‌గా ఎంసీ లింగన్న ప్రధాన కార్యదర్శిగా అమరవీని నర్సాపూర్ సహాయ కార్యదర్శిగా అనుముల భాస్కర్ కార్యనిర్వక అధ్యక్షుడిగా మనోజ్ యాదవ్ కోశాధికారిగా భూసారపు గంగాధర్ తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆమ్ ఆద్మీ పార్టీ బలోపేతానికి కృషి

**నిర్మల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో ఆమ్ ఆద్మీ పార్టీని అన్ని మండలాల్లో, గ్రామాల్లో పటిష్టం చేసేందుకు ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్తున్నట్టు జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో పార్టీ సమావేశం నిర్వహించి అన్ని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో గ్రామ కమిటీలను పట్టణ కమిటీలను ఏర్పాటు చేసేందుకు గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు సుధాకర్ హాజరవుతారని పార్టీ నాయకులు కార్యకర్తలు సమావేశానికి హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.




# ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లా విద్యార్థుల ప్రతిభ

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఇంటర్మీడియట పరీక్షా ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించి మందమర్రి తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ఎం.పి.సి.లో జి. అనూష (987), టి.హర్షిత (982), బి.పి.సి.లో పి. వైశాలి (986), ఎం.హాసిని (973), సి.ఈ.సి.లో ప్రతిమాదేవి (932), కె.శ్రీనిధి (927) మార్కులు సాధించారని తెలిపారు. భవిష్యత్తులో వార్షిక పరీక్షల ఫలితాలలో మంచిర్యాల జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మందమర్రి తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతులు దళారులను నమ్మిమోసపోవద్దు

## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

**లోకేశ్వరం, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
లోకేశ్వరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో ఉన్న మన్మద్ గ్రామంలో బుధవారం జొన్నలు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి, అమ్మి మోసపోవద్దని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుంది అన్నారు. వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకానికి రూ. 2320, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ. 2300 మద్దతు ధర లభిస్తుందన్నారు. రైతులు పండించిన తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు.

**నర్సాపూర్ (జి)మండలంలో...**
నర్సాపూర్ (జి) మండలంలోని గొల్లమాడ గ్రామంలో మార్క్ ఫెడ్, పిఎసిఎస్, ఆధ్వర్యంలో జొన్నలు, వరి కొనుగోలు కేంద్రాన్ని, స్థానిక శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. జొన్నలు క్వింటాలు ధర 3371 రూపాయలు, వరి క్వింటాల్ ధర 2320 ఉంటుందని రైతులు దళారులకు నమ్మి అమ్ముకోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ హయాంలోనే ఆలయాలకు మహర్దశ

## మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
ఆలయాల నిర్మాణాలకి ప్రభుత్వ నిధులు ఖర్చు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమైందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. సనాతనంగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతను భావితరాలకు తెలియచేస్తూ సన్మార్గంలో నడవాలని సూచించారు. ఆదిలాబాద్ రూరల్ మండలం చాంద (టి) గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుక మాత ఆలయ విగ్రహ ప్రతిష్టాపన వేడుకలను బుధవారం ఘనంగా జరిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి జోగు రామన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశా రు. జోగు రామన్న ఆలయ అభివృద్ధికి రూ. 5 లక్షల సహాయం అందించడంతో గ్రామస్తులు ధన్యవాదాలు తెలియచేశారు. శ్రీ గ్రామానికి చెందిన రేణుకా ఎల్లమ్మ నాట్య మండలి ప్రతినిధులు గ్రామాల్లో ప్రదర్శనలు నిర్వహించి, ఆలయ నిర్మాణం కోసం విరాళాలను సేకరించగా, ఆయన వారిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో నాయకులు గంద్రత్ రమేష్, శ్రీనివాస్, కొండ గణేష్ దమ్మపాల్, సతీష్, కుమ్రా రాజు, మహేష్ పాల్గొన్నారు.



# భూభారతి చట్టంతో రైతులకు మేలు






కడెం, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)

భూభారతి చట్టం ద్వారానే రైతులకు అన్ని రకాలుగా మేలు చేకూరుతుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పేర్కొన్నారు.బుధవారం కడెం మండలంలోని ధర్మాజీపేట గ్రామంలో నిర్వహించిన భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ధరణి పోర్టల్ ద్వారా నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం దొరలకు భూ ములను అప్పగించి,రైతులకు అన్యాయం చేశారని అన్నారు. ఆ నల్ల చట్టాన్ని బంగాళాఖాతంలో

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

కలపడానికి ప్రజా ప్రభుత్వం పూనుకొని,ధరణి పోర్టల్ కు బదులుగా భూభారతి చట్టాన్ని రూపొందించారని తెలిపారు. రైతులకు మేలు కూర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.రైతులు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి,రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హెల్మెట్ ధరిద్దాం ప్రాణాలను కాపాడుకుందాం

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఇంద్రవెల్లి, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)

ఇంద్రవెల్లి పట్టణ కేంద్రంలోని ప్రముఖ వ్యాపార వేత్త దీపక్ చింతవార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.నేడు వారి కుటుంబ సభ్యులు పెద్దకర్మ కార్యక్రమాన్ని నిర్వహించగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దీపక్ చింతవార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ తప్పని సరిగా రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించి,ద్విచక్ర వాహనాలను నడవాలని సూచించారు.తల్లి తండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలను నడపడానికి ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు.పట్టణ ప్రాంతాల్లో అవలంబిస్తున్న చట్టాన్ని త్వరలో మన ప్రాంతంలో అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.దీపక్ చింతవార్ గారు రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం బాధాకరమని అన్నారు.అనంతరం ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం - రైతుల చుట్టం

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)

రైతుల పాలిట శాపంగా మారిన ధరణి పోర్టల్ వ్యవస్థను బంగాళాఖాతంలో కలిపేస్తామని,ఆనాడు మాటిచ్చి నేడు ఆ మాటను నిలబెట్టుకొని రైతులకు అండగా నిలుస్తున్నామని ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో నిర్వహించిన భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ. బడా బాబుల అవినీతికి





అస్త్రంగా మారినా ధరిని పోర్టులను నేడు ప్రజా ప్రభుత్వం రద్దు చేసి భూభారతి చట్టాన్ని రూపొందించి రైతులకు మేలు చేకూరేలా చర్యలు చేపడుతోందని అన్నారు. ప్రతిఒక్క సామాన్య వ్యక్తి భూ సమస్యలు భూభారతి చట్టం ద్వారా మండల స్థాయి లోనే పరిష్కరించబడతాయని తెలిపారు. అనంతరం ఇటీవల జిల్లా కలెక్టర్ రాజర్షిషా గారు ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అవార్డు పొందిన సందర్భంగా కలెక్టర్‌ను ఎమ్మెల్యే సన్మానించారు. జిల్లాకు ప్రజలకు మరి న్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం కళ్యాణ లక్ష్మీ,షాది ముభారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తదనంతరం మార్క్ పెడ్ ద్వారా ఏర్పాటు చేసిన జొన్న కొనుగులు కేంద్రాలన్నీ ప్రారం భించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, జాయింట్ కలెక్టర్ శ్యామల దేవి, ఎంఆర్ఓ ప్రవీణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం,జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ జైవంత్, వ్యవసాయ శాఖ అధికారి గణేష్ రాథోడ్, రైతులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# నేటి నుంచి పాఠశాలలకు సమ్మర్ హాలీడేస్

ఆదిలాబాద్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)



రాష్ట్రంలోని పాఠశాలలకు రేపటి నుంచి నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. ఈనెల 24 నుంచి జూన్ 11 వరకూ ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, ఇతర గురుకులాలు మూతపడనున్నాయి. జూన్ 12న 2025-26 కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కానున్నది. కాగా, 2024-25 అకాడమిక్ ఇయర్ బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా బడుల్లో పేరెంట్స్ సమావేశాలు నిర్వహించి, స్టూడెంట్లకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. కాగా, సెలవుల్లో క్లాసులు నిర్వహించొద్దని అధికారులు హెచ్చరించారు.



# అక్రమ వడ్డీ వ్యాపారస్తులపై పోలీసుల కొరడా

- జిల్లా వ్యాప్తంగా 6 మండలాల్లో 30 బృందాలతో దాడులు..
- ప్రామిసరీ నోట్లు,ఇంటి స్థలాల పేపర్లు, డాక్యుమెంట్లు స్వాధీనం
- దాదాపు 20మందిపై కేసులు నమోదు
- వివరాలు వెల్లడించిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఇచ్చోడ, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)

జిల్లాలో అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై బుధవారం జిల్లా పోలీసు శాఖ కొరడా ఝులిపించారు. జిల్లా వ్యాప్తంగా 6 మండలాల్లో పోలీసులు 30 టీమ్‌లగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. అక్రమ వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న 20 మందిపై కేసులు నమోదు చేసి, వారి వద్ద నుంచి డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించిన, అధిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.

### ఇచ్చోడ మండలంలో కలకలం..

నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వడ్డీవ్యాపారం నిర్వహిస్తున్న వారిపై పోలీసులు దాడులు నిర్వహిస్తున్నరన్న సమాచారంతో ఇచ్చోడ మండలంలోని వడ్డీ వ్యాపారుల్లో కలవరం మొదలైంది. బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇచ్చోడ మండలంలోని పలు గ్రామాల్లో పోలీసులు ఉదయం నుంచే వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న పలువురు ఇళ్లలో ఆకస్మికంగా దాడులు నిర్వహించి వారి వద్ద నుంచి ప్రామిసరీ నోట్లు, చెక్కులు, ఇంటి స్థలాల పేపర్లు, డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. వడ్డీ వ్యాపారం నిర్వహించే వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారి నుంచి వివరాలను సేకరిస్తున్నారు. స్థానిక పోలీసులు కాకుండా సుదూర ప్రాంతాల నుంచి ప్రత్యేక పోలీసు బృందాలు వచ్చి ఈ దాడులు నిర్వహించారు.